# కాలిఫోర్నియా హాట్

N.S. నాగిరెడ్డి



వరల్డ్ కిల్లింగ్ ఆర్గనైజేషన్ రాయల్ ఏజంట్
నెంబర్‌వన్ కిల్లర్ ఎడ్వంచర్.

# కాలిఫోర్నియా హిట్

## (స్పైయాక్షన్ ఎడ్వంచర్)

రచన :

**N.S**
**నాగిరెడ్డి**

Cell : 8885740346
**బ్రిలియంట్ బుక్స్**
గులాబితోట, విజయవాడ - 3.

**CALIFORNIA HIT**

By

**N.S. Nagireddy**
Gulabhi Thota, Vijayawada - 520 003.

(C) అన్ని హక్కులు రచయితవి

E : Books Edtion - 2013

ఈ నవల కేవలం కల్పితం

టైప్ సెట్టింగ్,
**శ్రీ పరమేశ్వరి ప్రెస్**
విజయవాడ - 2.

# కాలిఫోర్నియా హిట్

**కళ్ళు** చిట్లించి తనకి ఎదురుగానున్న క్లబ్‌కేసి చూశాడు కిల్లర్. సన్నని వర్షపు జల్లులో మసక-మసకగా వెలుగుతున్న లైట్ల కాంతిలో జిగ్-జాగ్‌గా కనిపిస్తోందా క్లబ్ బిల్డింగ్! బోర్డులేని ఆ క్లబ్ పేరు ఎవరికీ తెలియదు.

కానీ ఆ క్లబ్ గురించి అందరికీ తెల్సు. అది కాలిఫోర్నియాలో ఎక్కువగా ఎన్‌లిస్టెడ్‌పర్సన్స్ ఎటెండ్ అయ్యే క్లబ్. కారణం, అందులో చేరే వ్యక్తులు సిండికేట్ మనుషులు కావటమే !

సరిగ్గా రాత్రి పదిగంటలకు క్లబ్ పూర్తి జీవం పోసు కుంటుంది. బార్‌లో తాగేవారితోపాటు కాసినోలో పేకాడే వారి సంఖ్య కూడా నెమ్మదిగా పెరగటం ప్రారంభిస్తుంది. ఆ తరువాత సమయంలో సరిగ్గా పన్నెండు గంటలయ్యేసరికి సిండికేట్ మనుష్యులతో నిండిపోతుందా క్లబ్‌అంతా.

ఆ క్లబ్‌ను మేనేజ్ చేసేది కూడా సిండికేట్ ఆపరేటివ్. అతను కిల్లర్‌కి బాగా తెల్సు.

గోల్డ్‌టిప్డ్ సిగరెట్ వెలిగించుకుని చేతికున్న రాడోవాచ్‌కేసి చూసుకున్నాడు కిల్లర్. సరిగ్గా పన్నెండు గంటలకు పదిహేను నిముషాలు వ్యవధి వుంది. కిల్లర్ చీకటిలో నిలబడి వున్నాడు. అందుకే క్లబ్‌లోకి వెళుతున్న వారికి అతను కనిపించడు కానీ వారు మాత్రం కిల్లర్ కంటికి స్పష్టంగా కనిపిస్తున్నారు.

సిగరెట్‌ని భుజంమీద నుండి వెనక్కు విసిరివేసి ఫెల్ట్ హాట్‌ను మరింతగా మొహంమీదకు లాక్కుని ముందుకు అడుగువేశాడు కిల్లర్. వర్షం జల్లు-జల్లుగా పడుతోంది.

కిల్లర్ వేసుకున్నది ఫుల్‌రెయిన్ కోట్. దాని బటన్స్ మెడవరకూ వున్నాయ్. అందుకే వాల్తర్‌ను ఎప్పటిలా హొల్‌స్టెర్‌లో కాకుండా రెయిన్‌కోట్ బ్రెస్ట్ పాకెట్‌లో వుంచాడు, తనకు అందుబాటులో వుంటుందని.

ఆ క్లబ్‌లో తనీ సమయంలో ప్రవేశించడమంటే వందలాది మొసళ్ళు వున్న సరోవరం మధ్యలోకి కళ్ళుమూసుకుని దూకడంతో సమానమని కిల్లర్‌కి బాగాతెల్సు !

తన శవానికి సిండికేట్ పెట్టిన ధర మిలియన్ అమెరికన్ డాలర్స్ ! ఆ విషయం తెలియని వ్యక్తి అంటూ సిండికేట్‌లో ఎవరూ లేరు. తెలిసిన వారిలో కిల్లర్‌ను చూడగానే అతనితల పైనున్న ఆ రివార్డ్‌ను అందుకోవాలని ప్రయత్నించని వారులేరు. అలా ప్రయత్నించి బ్రతికినవారు యింత వరకూ ఎవరూలేరు.

తను కాలిఫోర్నియాలో వున్నట్లు ఏ ఒక్కప్రాణికి తెలియదు. చివరికి డబ్ల్యూ.కె.ఓ. డైరెక్టర్‌కికూడా తెలియదు. ఇప్పుడు తను ఒక్కసారిగా ఆ క్లబ్‌లోకి అడుగుపెడితే కలిగే సంచలనం కిల్లర్ వూహించగలడు.

సెకన్స్‌లో ఆ వార్త కార్చిచ్చులా అండర్ వరల్డ్‌థగ్స్‌కి తెలిసి పోతుంది. దానితో పెదాలు తడుపుకుని తన వెంట ఎంతమంది పడతారో కిల్లర్‌కి తెలుసు.

అలాంటి ప్రమాదాలను లెక్కచేసే మనిషికాదు కిల్లర్. అతనికి కావలసిన వ్యక్తికి అతను అందజేయాలనుకున్న మెసేజ్, అతను కేవలం ఈ క్లబ్‌ద్వారా మాత్రమే పంపించగలడు. ఆ వ్యక్తికి ఆ సమాచారం అందటం ప్రస్తుత పరిస్థితుల్లో ఎంతో ముఖ్యం !

క్లబ్‌గేట్‌లోంచి మెల్లగా అవరణలోనికి అడుగుపెట్టాడు కిల్లర్. అతను సిండికేట్ సుప్రీమ్‌కమాండ్‌గా వుండే రోజుల్లో ఆ క్లబ్‌లో కొన్ని రాత్రులు గడిపాడు. అ క్లబ్‌లోని ప్రతిభాగమూ కిల్లర్‌కి స్పష్టంగా గుర్తుంది.

పెచ్చులూడి వెలవెల బోతున్న గోడలు కిల్లర్‌కి స్వాగతం చెపుతుండగా ప్రధానద్వారంలోంచి క్లబ్‌లోకి అడుగుపెట్టాడతను. క్లబ్ అంతా గోలగోలగా వుంది. ఎవరి టేబుల్స్ దగ్గర వాళ్ళు గుంపులుగా కూర్చుని వారి వారి ఘనకార్యాలు చెప్పుకుంటున్నారు. కిల్లర్ రాకను ఎవరూ గుర్తించలేదు.

ప్రయిటర్ మెల్లగా కాక్‌టైల్ కౌంటర్‌కేసి నడిచాడు. కౌంటర్‌లో ఆ క్లబ్ ప్రొహిగ్గిన్స్ స్వయంగా తనే గ్లాసెస్ నింపి కష్టమర్స్‌కి అందిస్తున్నాడు. ఓరకంట అతన్ని చూసి ఎదురుగా వున్న ఓ ఖాళీ స్టూలు లాక్కుని కూర్చుంటూ "హిగ్గిన్స్... విస్కీ... ప్లీజ్..." అన్నాడు తాపీగా.

"వెయిట్....!" అంటూ అటు తిరిగిన హిగ్గిన్స్ గుండె ఒక్క క్షణం లయతప్పింది. తన కళ్ళను తానే నమ్మలేనట్లు కనురెప్పలు టప-టప లాడించాడు. "నరేంద్రా...! నిజంగా... నువ్వేనా?" ఖంగుతిన్నట్లు అన్నాడు.

"వైనాట్...? పాత స్నేహితుడివని చూసేందుకు వచ్చాను...."

"హి.... హి..... రైట్.... కరెక్ట్‌నరేన్......... నేనే నిన్ను.... అసలు.... ఐమీన్......?" తడబడిపోతూ అర్థం పర్థంలేని భాషలో అన్నాడు హిగ్గిన్స్.

అప్పటికే బార్‌లోని కొందరి దృష్టి కౌంటర్ కేసి మరలింది. కిల్లర్‌ని చూడగానే అందరికీ క్షణకాలం మతిపోయింది. విస్కీ డోస్ ఎక్కువయిందేమో అన్న అనుమానంకూడా కలిగిందివారికి.

లేకుంటే... నరేంద్ర (కిల్లర్) నిరాయుధుడుగా ఇలా.... తమ ముందుకు ఈ సమయంలో, ఇలాంటి ప్రదేశంలోకి వంటరిగా రావటమా...? అందరి చేతులూ రివాల్వర్స్ బయటికి తీయాలని ప్రయత్నిస్తున్నా ఒక్కరి చెయ్యికూడా కోటు జేబులోకి వెళ్ళడం లేదు.

కిల్లర్‌ని చంపాలని ప్రయత్నించిన వాళ్ళే మయ్యారో అక్కడున్న వారందరికీ తెల్సు. భయంతో, టెన్షన్‌తో, ఏ ఒక్కరి అవయవాలుకూడా పనిచెయ్యడంలేదు.

మరోమాట మాట్లాడకుండా వణుకుతున్న చేతులతో గ్లాస్ నిండుగా విస్కీనింపి కిల్లర్ చేతులకు అందించాడు హిగ్గిన్. అతని కళ్ళకు కిల్లర్ ప్రశాంతంగా వున్న అగ్ని పర్వతంలా కనిపిస్తున్నాడు. ఏ క్షణంలో అతను రియాక్టు అవుతాడో వూహించడం కష్టం.

అంతవరకూ నవ్వులతో, కేకలతో కోలాహలంగా వున్న క్లబ్ ఒక్కసారిగా ప్రశాంతంగా మారిపోయింది. అందరి దృష్టీ కిల్లర్ మీదే కేంద్రీకృతమయింది. అందరి మనసులలోనూ ఒకటే ఆలోచన!

ఎందుకు వచ్చాడతను ఈ క్లబ్‌కి...? ఏమాశించి వంటరిగా తమ మధ్యన అడుగుపెట్టాడు...? కిల్లర్ వచ్చాడంటే తమలో ఎవరికో, ఏదో మూడింది... లేకపోతే అతని దృష్టి ఈ క్లబ్‌మీద పడదు.

మృత్యువును కౌగలించుకోబోయే ఆ వ్యక్తి తమలో ఎవరు...? తాపీగా విస్కీని సిప్ చేశాడు. అతని సర్వేంద్రియాలు అప్రయత్నంగా తననే చూస్తున్న సిండికేట్ థగ్స్‌నే గమనిస్తున్నాయ్. తనెంత రిస్క్ తీసుకుంటున్నాడో కిల్లర్‌కి తెల్సు !

వారందరూ ఒక్కసారిగా మూకుమ్మడిగా ఫైర్ ఓపెన్ చేస్తే తాను వారందరి బారినుంచి తప్పించుకోలేకపోవచ్చు.... కొంత మందిని చంపగలిగినా మిగిలిన వారు తనను సులభంగా కాల్చి పారెయ్యవచ్చు.

కానీ, తన చేతిలో చచ్చేందుకు ఎవరూ ముందుకు వచ్చే సాహసం చెయ్యరు. ఈ ఒక్క అవకాశమే కిల్లర్‌కి వున్నది ప్రస్తుతం!

ఖాళీ అయిన విస్కీ గ్లాస్ పెద్దగా చప్పుడు అయ్యేలా బార్ కౌంటర్ మీదపెట్టి వెనక్కి తిరిగాడు కిల్లర్. సరిగ్గా అతని వెనుక నిలబడిన హిగ్గిన్స్ టెంప్ట్ అయిపోతున్నాడు.

తనను గమనించే పొజిషన్‌లోలేని కిల్లర్‌ని క్షణంలో షూట్ చెయ్యగలిగితే...? అన్న కోరిక తల ఎత్తినా, దాన్ని అతని అంతరాత్మ నిర్దాక్షిణ్యంగా నొక్కి వేసింది. అందుకు కారణం ?

సిండికేట్‌లోని అతని ముప్ఫయి సంవత్సరాల అనుభవం తన చెయ్యి హోల్‌స్టర్‌మీద పడిన మరుక్షణం తన ప్రాణాలు అనంతవాయువుల్లో కలసిపోతాయని హిగ్గిన్స్‌కి క్లియర్‌గా తెలుసు.

అందుకే తన చేతులు రెండూ టేబిల్‌మీద ఆన్చి తన మనసు నుండి ఆ వూహను తరిమి వెయ్యడానికి ప్రయత్నించ సాగాడు మొండిగా.

చుట్టూ పరికించి చూశాడు కిల్లర్. మూగవాళ్ళలా తన కేసే చూస్తున్న సిండికేట్ థగ్స్ కనిపించారు అతని కంటికి వరుసగా. గొంతు సవరించుకున్నాడు కిల్లర్.

“ఇప్పుడు సరిగ్గా పన్నెండు గంటలయింది. యింకొక రెండుగంటల వరకూ నేను రౌండ్‌స్క్వేర్‌లో, వర్షంలో ఎదురుచూస్తూ వుంటాను... డెత్ మర్చంట్‌కి యిది నా సవాల్. రెండుగంటలలో అతను నన్ను చంపే ప్రయత్నం చెయ్యవచ్చు... ! ఈ సమయంలోగా అతను రాలేకపోతే, నాకు భయపడి అతనే మూలనో దాక్కున్నాడని నిర్థారించుకొని నేను కాలిఫోర్నియానుండి వెళ్ళిపోతాను... బోయిస్... ఈ సందేశం డెత్‌మర్చంట్‌కి అందజేయండి. ఓ.కే....!”

నిశ్శబ్దంగా వున్న వాతావరణంలో కిల్లర్ మాటలు పిడుగుల్లా ధ్వనించాయ్. వారు తేరుకునేలోపే ప్రధాన ద్వారం దాటిపోయిన కిల్లర్ ఆకారం అస్పష్టంగా కనిపించింది వారికి.

అంతే ! అప్పటివరకూ గూడుకట్టుకున్న నిశ్శబ్దం ఒక్కసారిగా బ్రద్దలయింది. ఎవరికి వారు ప్రక్కవాడితో ఏదో చెప్పటానికి ప్రయత్నిస్తున్నారు.

అదే సమయంలో ఒకవ్యక్తి నిశ్శబ్దంగా బార్‌లో ఓ మూలనున్న టెలిఫోన్‌కేసి నడిచి ఒక నెంబర్ డయల్ చెయ్యటం ఎవరూ గమనించలేదు !!

* * *

నిర్మానుష్యంగా వుంది రౌండ్‌స్క్వేర్ స్ట్రీట్‌లైట్స్ కేవలం గుడ్డికాంతిని మాత్రం యిస్తున్నాయ్. కాలిఫోర్నియాలోని నిర్జనమైన ప్రాంతాలలో అది ఒకటి. ముఖ్యంగా ఇటువంటి వర్షపు సమయంలో అక్కడ ఒక్క మనిషి కూడా కన్పించదు. అందుకే డెత్ మర్చంట్‌ను ఆ ప్రాంతానికి ఆహ్వానించాడు కిల్లర్.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1775**

*  *  *

**Read other books of N. S. Nagi Reddy @**

**http://kinige.com/kbrowse.php?via=author&name=N.S.+Nagi+Reddy&id=224**